నేటి దినపత్రిక

# సూర్య

బుధవారం17
జనవరి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు




# గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో దిట్ట.లాభాలతో పంట.

**నాడు సాఫ్ట్వేర్ ఉద్యోగి,నేడు మట్టి మనిషి.**

**గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంతో**

**మూడు రెట్ల లాభాలు.**

**జీవం కోల్పోతున్న పుడమి తల్లికి,భావితరాల బంగారు**

**భవిష్యత్తు పకృతి వ్యవసాయంతోనే**

**సాధ్యం:ఉప్పల సురేష్**



**చిట్టమూరు మేజర్ న్యూస్**60 శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.దేశ జిడిపిలో 18 శాతం వ్యవసాయ రంగం నుండి రాబడి ఉంటోంది.దేశానికి వెన్నుముక,కీలకంగా మారిన వ్యవసాయ రంగంలో నూతన ఒరవడికి యువత శ్రీకారం చుడుతోంది.తక్కువ పెట్టుబడితో పకృతి వ్యవసాయంలో ఎక్కువ లాభాలున్నాయి.

రసాయనాలతో నిస్సారంగా మారిన భూమి తల్లిని సహజ సాగు పద్ధతుల ద్వారా పునర్జీవం తేవాలన్న సంకల్పానికి లక్షల ఆదాయం కంటే లక్ష్యం గొప్పదని గో ఆధారిత ప్రకృతి సేద్యానికి శ్రీకారం చుట్టారు ఆయన. వ్యవసాయంలో సరైన పద్ధతులు,ఆచరణతో ఆర్థికంగా నిలబడి,పకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన,పోషక విలువలు కలిగిన పంటలు సాగు చేపట్టి,జీవం కోల్పోయిన మట్టిలో బంగారు పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మన్నెమాలకు చెందిన మట్టి మనిషి ఉప్పల సురేష్ పై రైతు పండగ సంక్రాంతి సందర్భంగా మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం.దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల మాయలో అనేక రకాల రసాయన ఎరువుల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోవడం సేద్యాన్ని పతనావస్థకు చేర్చింది.భూములు నిస్సారంగా మారి,చీడపీడల ఉధృతి పెరిగి దిగుబడులు తగ్గుతూ వచ్చాయి.ఓవైపు పెరిగిన పెట్టుబడి,మరోవైపు కూలీల కొరతతో సాగు భారం రైతన్నను వెంటాడుతోంది.10 సంవత్సరాల సాఫ్ట్వేర్ ఉద్యోగిగా తన సంపాదనలో 80శాతం వరకు అనారోగ్యానికి ఖర్చు చేయవలసి రావడంతో కలుషిత ఆహారం ద్వారా సమస్యల బారీన పడ్డామని గుర్తించిన ఉప్పల సురేష్ గో ఆధారిత ప్రకృతి వ్యవసాయమే పరిష్కారమని హైదరాబాద్ కు చెందిన సేవ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయరామ్ సహకారంతో సేద్యాన్ని ప్రారంభించాడు.7 సంవత్సరాల క్రితం ఎకరంతో పకృతి వ్యవసాయాన్ని ప్రారంభించిన ఆయన నేడు 7ఎకరాలలో సాగు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.400 రకాల దేశవాళీ విత్తనాలను పరిరక్షిస్తూ,ప్రధాన రకాల పంటలను స్వయంగా పండించి,ప్రాసెసింగ్ నిర్వహించి ప్రస్తుత మార్కెట్ ధరల కంటే తక్కువగా అందిస్తున్నామన్నారు.సహజ సిద్ధంగా లభించే ఆవు పేడ,సొంతంగా తయారుచేసిన జీవామృతాలు,రసాయన రహిత ఎరువుల ద్వారా పండించి,సొంతంగా ఏర్పాటు చేసుకున్న మిషనరీ ద్వారా అత్యంత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న సంకల్పంతో దేశవాళీ ప్రధాన రకాలైన భాహురూపి,నివారిణి (నవార), మైసూర్ మల్లిగ,చిట్టి ముత్యాలు పంటలను సాగు చేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం వరి పైరు 5అడుగులకు పైగా పొడువుతో సాగవతున్న పంటల సాగు కాలం 120 నుండి 140 రోజులన్నారు.

**ప్రస్తుతం పండిస్తున్న రకాలు,వాటి ప్రాధాన్యత.**

భాహురూపి:- పంట కాలం 140 రోజులు కాగా,మోకాలి నొప్పులు,మలబద్ధకం తగ్గించి,రోగనిరోధక శక్తిని పెంచి, రోజంతా ఉత్తేజభరితంగా ఉండటానికి సహాయపడుతుందని,రోజు వారి వాడకానికి ఉపయోగపడే రకం.దీని ధర కిలో 80 రూపాయలు.

నివారిణి/నవార:-పంట కాలం 120 రోజులు కాగా, షుగర్ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నియంత్రణలో ఉంచడానికి అత్యంత ఉపయోగకరమైన రకం. 45 రోజులు క్రమం తప్పకుండా వాడితే షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. కిలో 80 రూపాయలు.

మైసూర్ మల్లిగ:- ఇవి ఎదిగే పిల్లలకు అత్యంత సహాయకారిగా ఉపయోగపడుతుందన్నారు. కిలో 100 రూపాయలు.

చిట్టి ముత్యాలు: ఇవి దేశవాళీ పలావ్,బిరియానీలకు అత్యంత రుచికరమైందన్నారు. కిలో 100రూపాయలు.

సాగుదారులను గుర్తించి, అనుకున్న ఫలితాల సాధనకు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి,అవగాహనా కార్యక్రమాలు,విస్తృత ప్రచారాలు,ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.మనిషి మనుగడ ఉన్నంతవరకు వ్యవసాయం ఉంటుందన్న ఆయన వ్యవసాయంలో సరైన పద్ధతులు,ఆచరణ ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా సమాజానికి మేలైన పంటలు భావితరాల ఆరోగ్యకరమైన భవిష్యత్తు,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించవచ్చన్నారు.గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం ఊరూరా ఫరిడవిల్లాలని, ఆరోగ్య పరిరక్షణకు రసాయన రహిత సేంద్రీయ ఎరువుల వాడకం,ఆహార ఉత్పత్తులు వినియోగం పెరగాలని తద్వారా అరోగ్యకర సమాజాన్ని ఏర్పాటు చేయగలమన్నారు.గో ఆధారిత పకృతి వ్యవసాయంపై మక్కువ ఉన్నవారికి తన వంతు ప్రోత్సాహం అందిస్తానన్న ఆయన ఫోన్ నెంబర్ 8951509067 ను సంప్రదించవచ్చన్నారు.

# వైకాపా పై ప్రజలు నమ్మకంతో ఉన్నారు.... నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి





**దక్కిలి మేజర్ న్యూస్ :**దక్కిలి మండలం కమ్మపల్లి గ్రామ వైకాపా నాయకుడు నర్రావుల. వేణుగోపాల్ నాయుడు సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నేదురు మల్లి. రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మిట్ట వడ్డిపల్లి,వెంబులూరు గ్రామంలోని స్థానిక వైకాపా నాయకులుతో మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమ్మపల్లిలో భోజనం అనంతరం గ్రామస్తులు, మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దక్కిలి మండలంలో నాపై ప్రత్యేక అభిమానం కనబరుస్తున్నారని, చాలా గ్రామాలలో మా తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి, మా తల్లి శ్రీమతి రాజ్యలక్ష్మి చేసినటువంటి అభివృద్ధి అనంతరం ఏ నాయకులు చేయలేదని వారిపై విశ్వాసం నమ్మకమే నాపై కనపరుస్తున్నారని అందుకు నాకు చాలా ఆనందంగా గర్వం కూడా ఉందన్నారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి పాలన వైకాపాపై ప్రజలు చాలా అభిమానంతో ఉన్నారని, రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో నేను వెంకటగిరి శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని మంచి మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం కూడా నాకు ఉందన్నారు. మొన్న జరిగిన సామాజిక చైతన్య యాత్రలో సైతం దక్కిలి మండలంలో నాయకులు సమిష్టి కృషి చాలా బాగుందని, ప్రజల సైతం ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. చిన్నచిన్న లోట్లపాట్లు సవరించుకొని అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు చెలికం శంకర్ రెడ్డి, దేవుని వెలంపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రకాష్ నాయుడు, జెసిఎస్ మండల ఇన్చార్జి చింతల శ్రీనివాసరెడ్డి, వైకాపా మండల ప్రెసిడెంట్ పెట్లూరు జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ చెంచయ్య,వేపమాను యువరాజు,ఎమ్మెల్ నారాయణరెడ్డి,కోళ్లపూడి వేణుగోపాల్, పాదిలేటి దశరథరామరెడ్డి, పలుగోడు రమణారెడ్డి,భాస్కర్ నాయుడు,ఘట్టమనేని శ్రీనివాస్ నాయుడు,అరుణాచలం,వేముల మల్లికార్జున నాయుడు,నడింపల్లి రత్నం నాయుడు,పులకంటి రామారావు, కొమ్మినేని కోటేశ్వరరావు తదితర మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అయ్యప్ప స్వామి జ్యోతి ప్రజ్వలన



**కోట,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దంపతులు సోమవారం అయ్యప్ప స్వామి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర సంక్రాంతి సందర్భంగా శబరిమలలో అయ్యప్ప మకర జ్యోతి ప్రజ్వలన సమయంలో ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో అయ్యప్ప భక్తులు వందల కిలోల కర్పూరముతో జ్యోతి ప్రజ్వలన చేయడం ఆనవాయితీ. .. ఈ క్రమంలో సోమవారం నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి సతీమణి బిందు రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. జ్యోతి ప్రజ్వలన సమయంలో స్వామియే శరణ మయ్యప్ప నామ స్మరణతో లక్ష్మీ గణపతి ఆలయం మార్మోగింది. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై దాడులు - నలుగురు అరెస్ట్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలోని మామిడి కాలవద్ద గల స్మశానం నందు మంగళవారం నాడు కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు. నాయుడుపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో గడ్డం వెంకటేశ్వర్లు, వల్లిపల్లి మునిరాజ, కైనూరు వీరాస్వామి, నెలవల రమణయ్య అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 5500 రూపాయల నగదును, సెల్ ఫోన్లను, మూడు పందెం కోళ్లను రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను తదుపరి చర్యల నిమిత్తం నాయుడుపేట పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సెబ్ సి.ఐ.ఆర్.యు.వి.ఎస్. ప్రసాద్ మరియు నాయుడుపేట సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ లు మాట్లాడుతూ నాయుడుపేట పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా కోడిపందాలు, గంజాయి రవాణా, అక్రమ ఇసుక తరలింపు మొదలగు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న ఎడల అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సబ్ సిఐ ఆర్యువిఎస్ ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ పి సుకుమార్ కానిస్టేబుల్ పి వెంకటేశ్వర్లు రమణయ్య పి సుబ్బయ్య ఎం తిరుమలరావు మరియు నాయుడుపేట సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం

**చిల్లకూరు మేజర్ న్యూస్:**చిల్లకూరు మండలం, కోట క్రాస్ రోడ్డు ప్రాంతంలోని నక్కల వారి కండ్రిగలో నివాసముంటున్న పులకంటి జయమ్మ 46సం" అనే మహిళ గత మూడేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమై ఉంది.పేదవారు కావడంతో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకో లేక జీవచ్ఛవంలా బ్రతుకుతున్న జయమ్మ కుటుంబ సభ్యులకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు,శ్రీమతి శిరీష లు వైద్య ఖర్చులకోసం ఐదువేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జయమ్మను ఆదుకునేందుకు మా ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు.వీరితోపాటు ట్రస్ట్ అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు.కార్యదర్శి రామయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## పశువులకు రైతులు ప్రత్యేక పూజలు...



**సంగం. మేజర్ న్యూస్.**సంగం లో కనుమ పండుగ ను పురస్కరించుకుని రైతులు పశువులకు ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు.సంగం తూర్పు వీధి గంగమ్మ గుడి ప్రాంతంలో రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏడాది పాటు తమతో పాటు కష్ట పడిన గొర్రెలకు,గేదెలకు రంగులు వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా గొర్రెల దొడ్డి లో ప్రత్యేకంగా కనుమను పురస్కరించుకుని కాట్రాయుడు దేవుడికి పూజలు నిర్వహించారు.తమను తమ పశు వులను చల్లగా చూడాలని మొక్కుకున్నారు.

## సంగమేశ్వర స్వామి కొండ తిరుగుడు ఉత్సవం...



**సంగం. మేజర్ న్యూస్.**సంగంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి కొండ తిరుగుడు ఉత్సవం వైభవంగా మంగళవారం ప్రారంభమైంది.ముందుగా ఉత్సవం శివాలయం నుండి ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవాన్ని ప్రారంబించారు.భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ గ్రామోత్సవం కొరిమెర్ల, తలుపురుపాడు, తరుణవాయి గ్రామాలలో వైభవంగా జరుగుతుంది. ఉత్సవం తిరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నాగార్జున రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ల

## ప్రజా దీవెన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలంలో ఈ నెల 19వ తేదీన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు చే నిర్వహించే ప్రజా దీవెన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కోరారు అందులో భాగంగానే 17వ తేదీన మండల నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు ఈ సమావేశంలో ప్రజా దీవెన కార్యక్రమం ఎలా ఏ విధంగా నిర్వహించాలో చర్చించడం జరుగుతుందని తెలిపారు కావున మండలంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు

# దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి కి ఘన నివాళి..

## వైసిపి సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి.



**సంగం.మేజర్ న్యూస్.**సంక్రాంతి సందర్భంగా మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీ వద్ద దివంగత నేతలు వైయస్ రాజశేఖర్ రెడ్డి మేకపాటి గౌతం రెడ్డి విగ్రహాలకు వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళవారం సంక్రాంతి సందర్భంగా పెద్దలను గుర్తు చేసుకోవాలని ఉద్దేశంతో దివంగత నాయకులకు నివాళు లర్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డితో వారు చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసుకుంటామని అదేవిధంగా తమ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు, సంగమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రవీంద్రబాబు, రాచపూడి రమేష్. ట్రేడర్స్.వైసిపి యువజన సంఘం అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు జహంగీర్, ఎర్రం శెట్టి శివ , ఎందాసి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్.



**బోగోలు మేజర్ న్యూస్:-** సంక్రాంతి సందర్భంగా బిట్రగుంట రైల్వే ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా పసుపులేటి సుధాకర్ దంపతులను ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ బిట్రగుంట క్రీడలకు పుట్టిల్లు అని తెలిపారు. ఫుట్బాల్, క్రికెట్, అథ్లెటిక్స్ వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించడం కూడా జరిగిందని తెలిపారు. కొంతమంది క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు,శిక్షణ లేకపోవడం వలన వెనుకబడిపోవడం జరిగిందని తెలిపారు.పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో స్కూల్లో కాలేజీల్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఆటల పోటీలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసంతో ఒత్తిడిని జయించడం జరుగుతుందని తెలిపారు.బిట్రగుంటకు రైల్వే పరంగా పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పసుపులేటి సుధాకర్ అన్నారు.అనంతరం విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. విజేతగా నిలిచిన సుధా మెమోరియల్ టీంకు లక్ష రూపాయల నగదు బహుమతి మరియు ట్రోఫీని అందించారు. రన్నర్స్ గా నిలిచిన త్రిపురా కన్స్ట్రక్షన్ టీం హైదరాబాద్ టీంకు 50 వేల రూపాయల నగదు బహుమతి మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు, సీనియర్ క్రీడాకారులు మనో నవీన్ తదితరులు పాల్గొన్నారు.జాతీయ ఫుట్బాల్ టీం విజేతగా సుధా మెమోరియల్ టీం బిట్రగుంట.సంక్రాంతి సందర్భంగా బిట్రగుంటలో నిర్వహించిన జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంటులో బిట్రగుంటకు చెందిన సుధా మెమోరియల్ టీం విజేతగా నిలవడం జరిగింది. సోమవారం రైల్వే గ్రౌండ్ లో నిర్వహించిన ఫైనల్ పోటీల్లో బిట్రగుంటకు చెందిన సుధా మెమోరియల్ టీం మరియు త్రిపుర కన్స్ట్రక్షన్ హైదరాబాద్ టీమ్ లో హెూరాహెూరీగా తలపడడం జరిగింది నిర్ణీత కాల వ్యవధిలో ఇరుజట్లు గోల్స్ చేయకపోవడంతో పెనాల్టీ షూట్ అవుట్ కు వెళ్లడం జరిగింది. సుధా మెమోరియల్ టీం 4-3 తేడాతో త్రిపుర కన్స్ట్రక్షన్స్ హైదరాబాద్ పై విజయం సాధించడం జరిగింది.

సుధా మెమోరియల్ టీం బిట్రగుంట విజయం సాధించడంతో బిట్రగుంట వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# కొండల్లోభైరవ స్వామికి ప్రత్యేక పూజలు..



### భైరవుని దర్శించాలంటే కొండల్లో గుహల్లో వెళ్లాల్సిందే..

### భైరవుని ఆశీస్సులు ఉంటే సంతానం కలుగుతుంది...

### సాయినగర్ యువతఆధ్వర్యంలో..

**సంగం. మేజర్ న్యూస్.**సంక్రాంతి సంబరాలలో భాగంగా, ప్రతి సంవత్సరం కనుమ పండుగ నాడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పూజా మహెూత్సవంలో భాగంగా , ఈ సంవత్సరం కూడా కనుమ పండుగ పురష్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు సంగం కొండ గృహల్లో దర్శనమిస్తున్న భైరవుడికి ప్రత్యేక పూజలు సాయి నగర్ యువత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ గృహల్లో రెండు కిలోమీటర్ల దూరంలో భైరవ స్వామి కి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవుని దర్శించాలంటే రెండు కిలోమీటర్లు అడవిలోనే వెళ్లాల్సి ఉంది. అలాంటిది సాయి నగర్ యువత అడవిలో గుండ బాట నిర్వహించి పాధ చారులకు సహాయపడ్డారు . నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భైరవుడ్ని దర్శించుకుని , ఆయన ఆశీస్సులు ఉంటే పిల్లలు లేని వారికి పిల్లలు కలుగుతారని నమ్మకం. మహిళా భక్తులు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సాయినగర్ యువత శివ , బండి కుమార్ , పవన్ , ఆల్లూరి ప్రసాద్ , వినయ్ ,ఆళ్ళ ప్రశాంత్ , నాని , హేమంత్ ,హర్ష , తేజ , జగదీష్ , యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ లో డిఆర్ వర్ధంతి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోసోమవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, స్వర్గీయ డిఆర్ కావలి ప్రాంతంలో మొట్టమొదటి రెడ్ క్రాస్ సభ్యులని పేర్కొన్నారు. వారు తమ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్ క్రాస్ విభాగాలను ప్రారంభించి, కావలి ప్రాంతంలో రెడ్ క్రాస్ ఉద్యమానికి పునాదులు వేశారని అన్నారు. ప్రముఖ రక్తదాత పెళ్ళకూరి గోపిక్రిష్ణ ద్వారా విశ్వోదయ విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించి, రక్తదాన ఉద్యమానికి కూడా నాంది పలికారని వివరించారు. ఈ కార్యక్రమంలో గంధం ప్రసన్నాంజనేయులు, పేరూరి కొండలరావు, కోర్సిపాటి హరినారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులతో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమావేశం



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్యమేజర్ న్యూస్**

నాయుడుపేట మండలం మేనకూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నివాసంలో మంగళవారం వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పలువురు ప్రముఖ వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. కట్టా సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకున్న రామ్ కుమార్ రెడ్డికి స్థానిక వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికి, ఆయనకు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులతో నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కలిసికట్టుగా పనిచేసి,నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని రామ్ కుమార్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పండుగలను మైమరిపిస్తూ ఏటి పండుగ







**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నాయుడుపేట పట్టణంలోని స్వర్ణముఖి నదిలో జరిగే ఏటి పండుగ ఉత్సాహంగా నిర్వహించారు. నాయుడుపేట మున్సిపాలిటీ వారు నిర్వహిస్తున్న ఏటి పండుగను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంతోపాటు వివిధ మండలాల ప్రజలు భారీగా ఏటి పండుగలో పాల్గొన్నారు. మహిళలు గొబ్బెమ్మ ప్రతిమలను భక్తితో పూజలు నిర్వహించి స్వర్ణముఖి నది నీటిలో వదిలి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోపాటు ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దారా రవి, కావేరిపాకం అశోక్ కుమార్, షేక్ షబ్బీర్ ,చదలవాడ కుమార్, సూళ్లూరుపేట ఎంపీపీఅనిల్ రెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈదారత్నశ్రీ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పాదర్తి హరినాద్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి,షేక్ రహంతుల్లా,చేవూరు చెంగయ్య, చెందేటి వెంకటేశ్వర్లు,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను ఆమోదించేంతవరకు సమ్మె కొనసాగింపు



### 36వరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించేంతవరకు, తమ డిమాండ్లను సాధించేంతవరకు తమ పోరాటం ఆగబోదని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె మంగళవారానికి 36వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. చర్చలంటూ పిలిచిన పాలకులు తమ న్యాయమైన కోర్కెలను ఆమోదించడకుండా నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు జి.లక్ష్మిపతి, విద్యుత్ ఉద్యోగులసంఘ నాయకుడు మహేష్, సిపిఎం పట్టణ మాజీ కార్యదర్శి ఎం.నాగేంద్ర తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గండ్లవేడులో ఘనంగా మాయావతి జన్మదినవేడుకలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం గండ్లవేడులోని బౌద్ధారామంలో మంగళవారం ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అఖిలభారత బహుజనసమాజ్‌పార్టీ అధ్యక్షురాలు, ఉక్కుమహిళ మాయావతి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు ,సీనియర్ న్యాయవాది, రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి నందా ఓబులేశు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో మహిళానాయకులు నందా కళ్యాణి తదితరులు మాయావతి జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అత్యంత కోలాహలంగా ఆనందోత్సాహాల మధ్య మాయావతి జన్మదినవేడుకలను నిర్వహించారు. మాయావతి నాయకత్వపటిమ, సామాజికస్పృహ, స్థిరసంకల్పనైజం తదితర జీవితవిశేషాలను ఓబులేశు తన ప్రసంగంలో వివరించారు. మాయావతి నాయకులకు, ప్రధానంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కోలాహలంగా సాగుతున్న సంక్రాంతి ఆటలపోటీలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ఆటలపోటీలు మంగళవారం కూడా కోలాహలంగా సాగాయి. ఈపోటీల్లో భాగంగా షటిల్ ప్రాంగణాన్ని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని ప్రారంభించారు. షటిల్ పోటీలను జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్ మల్లిక శ్రీనివాసులు ప్రారంభించారు. ఈపోటీలను 3రోజుల క్రితం ప్రారంభించగా ముఖ్యఅతిథిగా యువపారిశ్రామికవేత్త, బిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి పాల్గొన్న విషయం తెల్సిందే. మంగళవారం పోటీలను ప్రారంభించిన సంధాని, శ్రీనివాసులు క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం బ్యాటింగ్ చేశారు. ఈసందర్భంగా సంధాని మాట్లాడుతూ 40సంవత్సరాలుగా ఆత్మకూరులో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పండుగల సందర్భంగా యువత దృష్టి చెడు వ్యసనాలవైపు మరలకూడదన్న లక్ష్యంగా ఈపోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని ఆత్మకూరు మండల డివైఎఫ్‌ఐ అధ్యక్షుడు నందా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గండ్లవేడులో ఘనంగా మాయావతి జన్మదినవేడుకలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం గండ్లవేడులోని బౌద్ధారామంలో మంగళవారం ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అఖిలభారత బహుజనసమాజ్‌పార్టీ అధ్యక్షురాలు, ఉక్కుమహిళ మాయావతి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు ,సీనియర్ న్యాయవాది, రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి నందా ఓబులేశు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో మహిళానాయకులు నందా కళ్యాణి తదితరులు మాయావతి జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అత్యంత కోలాహలంగా ఆనందోత్సాహాల మధ్య మాయావతి జన్మదినవేడుకలను నిర్వహించారు. మాయావతి నాయకత్వపటిమ, సామాజికస్పృహ, స్థిరసంకల్పనైజం తదితర జీవితవిశేషాలను ఓబులేశు తన ప్రసంగంలో వివరించారు. మాయావతి నాయకులకు, ప్రధానంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పధకాలెన్ని అమలుచేస్తున్నా ప్రభుత్వ పాఠశాలలకు తగ్గుతున్న విద్యార్థులు



### -విలీనంతో పలుపాఠశాలల మనుగడ ప్రశ్నార్థం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రాథమిక విద్యను వృద్ధిచేయాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, బడిఈడు చిన్నారులందరినీ ప్రభుత్వ పాఠశాలలకు రప్పించాలని అనాదిగా ప్రభుత్వాలు ఎన్నోరకాల యత్నాలు, ప్రయోగాలు చేస్తున్నా, నేటి ప్రభుత్వం అనేక మార్పులు, సంస్కరణలు తెచ్చినా ఫలితం మాత్రం ఆశాజనకంగా కానరావడం లేదు. ఆత్మకూరు మండలంలో పరిశీలిస్తే ఏఏటికాఏడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూనే ఉండగా కొన్ని పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. తాజా తరగతుల విలీన ప్రక్రియకూడా కొన్నిపాఠశాలల ఉనికికే ప్రమాదం ఏర్పడేలా ఉంది. గత సంవత్సరం అందుకు చక్కటి ఉదాహరణగా ఆత్మకూరు పట్టణంలోని ఉర్దుప్రాథమిక పాఠశాల నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.. ఆస్కూల్లో తరగతుల విలీనానంతరం ఒక్క విద్యార్థిని, ఒక్క ఉపాధ్యాయుడుతో ఆపాఠశాల కొనసాగింది. అయితే తక్కువమంది విద్యార్థులున్న పాఠశాలల్లో కూడా లక్షలాదిరూపాయలతో నాడునేడు కార్యక్రమంద్వారా లక్షలాదిరూపాయల వ్యయంతో భవనాల నిర్మాణాలు, మరమ్మత్తులు తదితర పనులు మాత్రం జరుగుతుండడం గమనార్హం. ఈ విద్యాసంవత్సరంలో ఆరవేడుజంగాలపల్లి పాఠశాల ఇద్దరు విద్యార్థులతో సాగుతుంది. రానున్న విద్యాసంవత్సరంలో ఈ పాఠశాలలు కొనసాగే పరిస్థితి ఏమాత్రం ఉండబోదన్నది ఎవరు ఔనన్నాకాదన్నా అక్షరసత్యం. గతప్రభుత్వంలోకానీ, నేటి ప్రభుత్వంలో కానీ అనేక విద్యాచట్టాలు తెచ్చారు. పాఠశాల విద్యాకమిటీలు, ప్రతిభగల విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీలు, తాజాగా స్కూల్‌పేరెంట్స్‌కమిటీలు , నూతన విద్యాచట్టాలు అంటూ అనేకం అమలుచేశారు. పోదాంబడికి, మళ్ళీబడికి, బడిబాటలాంటి ఎన్నో ప్రయోగాలు చేశారు. పాఠశాలలకనుబంధంగా వసతిగృహాలను నిర్వహిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫారం దుస్తులు, మాధ్యాహ్నభోజనం తదితరాలను ఉచితంగా సమకూరుస్తున్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, నాడునేడు తదితర కార్యక్రమాలెన్నో అమలుచేస్తున్నారు. బడిబయట 14సంవత్సరాలలోపు వారు తప్పకుండా బడిలోనే ఉండేలా చట్టాలు చేశారు. తీరా చూస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. బడిబయట కొందరు బడిఈడు పిల్లలు కన్పిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ప్రాథమి, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ప్రభుత్వంకు చెందినవి 76కాగా 2021-22 సంవత్సరంలో మండలంలో 1నుండి10తరగతులకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 5503మందికాగా 2022-23విద్యాసంవత్సరంలో పరిశీలిస్తే 5126మందిగా ఉన్నారు. 2021 సంవత్సరం అడ్మిషన్లు బాలురు2523కాగా ఈదపా 2267గా ఉంది. బాలికలు గత ఏడాది 2980కాగా 2022లో 2859గా ఉంది. ఈదపా అడ్మిషన్లు వేసవిసెలవులనంతరం అడ్మిషన్ల ప్రక్రియ జరుగగా ఇప్పటివరకు 76 పాఠశాలల్లో 4917మంది విద్యార్థులుగా ఉన్నారు. ఈనెలాఖరువరకు అడ్మిషన్లున్నాయని అధికారులు చెబుతున్నా ఈ 10రోజుల్లో ఎవరూ చేరే పరిస్థితి ఉండబోదనేది అందరి అభిప్రాయం. 2021-22లో ప్రభుత్వ పాఠశాలల్లో 1నుండి 10తరగతులు విద్యార్థులు 5503కాగా 2022-23లో ఆసంఖ్య 5126కు తగ్గగా ఈదపా 2023-24 విద్యాసంవత్సరంలో ఆసంఖ్య 4917కు తగ్గింది. కాగా 76పాఠశాలల్లో 4917కాగా 22 ప్రవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 3715గా ఉండడం గమనార్హం. గతవిద్యాసంవత్సరంలో కేవలం ఒక్క విద్యార్థితో ఒకపాఠశాల, ఇద్దరు విద్యార్థులతో ఒక పాఠశాల కొనసాగగా ఈదపా ఒక పాఠశాలలో ఇద్దరే విద్యార్థులు, ఒక పాఠశాలలో నలుగురు, ఒక పాఠశాలలో 5మందిగా ఉన్నారు. గత ఏడాది ఒక్క విద్యార్థి ఉన్న పాఠశాల ఈదపా 5కుచేరడం విశేషం. ఈదపా 10మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలు పరిశీలిస్తే ఆరవేడుజంగాలపల్లి(2), ఆత్మకూరు ఎల్‌ఆర్‌పల్లి ఉర్దు(5), సాతానుపల్లి(4), రావులకొల్లు(9), అప్పారావుపాళెం ఈస్ట్‌హరిజనవాడ(6), అల్లీపురం(6), పేరారెడ్డిపల్లి ఎస్‌టి(7), వాసిలి ఎస్‌సి(4), అప్పారావుపాళెం పడమర ఎస్‌సి (6), దేపూరు యుపి(7), చెర్లోయడవల్లి(9)మందిగా ఉండగా 20మంది విద్యార్థులలోపు పాఠశాలలు పరిశీలిస్తే కరటంపాడుమెయిన్(13), నబ్బీనగరం(12), గొల్లపల్లి(14), అశ్వనీపురం(14), మురుగుళ్ళ ఎస్‌సి(11), నల్లపురెడ్డిపల్లి(15), ఆత్మకూరు ఈస్ట్(17), నరసాపురం(18), ఆత్మకూరు టెక్కె(15) మంది విద్యార్థులతో కొనసాగుతున్నాయి. తరగతుల విలీనం అని పలువురు చెబుతున్నారు. అయితే అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చూసినా గత ఏడాదికన్నా ఈదపా 209మంది విద్యార్థులు తగ్గారు. 76ప్రభుత్వ పాఠశాలల్లో 4917మంది విద్యార్థులుండగా మండలంలోని 22 ప్రవేటు పాఠశాలల్లో చూస్తే 3715మంది విద్యార్థులున్నారు. ఇవన్నీ ప్రభుత్వ లెక్కలేకాగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయపోస్టుల నిష్పత్తికోసం ఒకటిఅరా విద్యార్థుల సంఖ్య కాస్తా ఎక్కువగానే చూపి ఉంటారని పలువురి వ్యాఖ్యగా విన్పిస్తోంది. మరి ఎన్ని సంస్కరణలు, ఎన్నిమార్పులు చేపట్టినా, ఎన్నెన్నో పధకాలు ప్రవేశపెట్టినా, హాస్టల్స్‌లో, పాఠశాలల్లో భోజనం మెనూ మార్చినా, షూలు, టైలు, ఇతర విద్యాసామగ్రిని ఉచితంగా సమకూరుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరగడంలేదు, లేక నాణ్యమైన విద్య లభించడంలేదా అనేది సర్వత్రా చర్చనీయంశంగా ఉంది. మరి ఈపరిస్థితిని ప్రభుత్వం ఎలాభావిస్తుందో, ఎలా పరిగణిస్తుందో, ఇంకేదైనా కొంగ్రొత్త ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తుందేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరు ప్రాంతంలో కోట్లవ్యయపు ఎత్తిపో(యిన)తల పధకాలు

### -పునరుద్ధరణ యోచనేలేని ప్రభుత్వాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో దశాబ్దాల తరబడి కోట్ల రూపాయల ప్రభుత్వనిధులు వ్యయం చేసి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పధకాలు వాటి ఆనవాళుళ్ళు కూడా లేకుండా నిరుపయోగం కాగా వాటిని పునరుద్ధరించాలని పలువురు రైతులు కోరినా ప్రయోజనం లేకపోయింది. సాగునీటి వనరులను పెంచాలని, భూగర్భజలాలమట్టం గణనీయంగా పెంచాలని, వర్షాధారపు సాగునీటి వనరులున్న గ్రామాల రైతులకు సాగునీరందించాలని భావించిన ప్రభుత్వం ఇరిగేషన్ అబివృద్ధి కార్పోరేషన్ (ఐడిసి) ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కోట్లాది రూపాయల వ్యయంతో గతంలో ఆత్మకూరు ప్రాంతంలోని పలు గ్రామాల్లో ఎత్తిపోతల పధకాలను ఏర్పాటు చేశారు. భూమిఅబివృద్ధి పధకం ద్వారా కూడా నిధులు వ్యయం చేశారు. కానీ క్రమీణా నిర్వహణా లోపంతో ఆపధకాలు మరుగునపడిపోయాయి. లక్షలు వ్యయం చేసిన ఈ పధకాల లక్ష్యం గొప్పదే అయినా నీరుగారిపోయింది. మూడేళ్ళుగా పుష్కలంగా వర్షాలు కురిసి సాగునీటి కొరత లేకుండా రైతులు పంటలు సాగుచేసుకుంటుండగా గత ఏడెమినిది సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్తితి ఏర్పడడం, పైతట్టు ప్రాంతాల నుండి సోమశిల జలాశయంకు మాత్రం కొంతమేరకు నీరు రప్పించడం, ఆపరిధిలోని రైతులు మాత్రం కష్టంగా ఒక పంట పండించుకోవడం తెల్సిందే. గత ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంతోపాటు గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పధకాలను కూడా పునరుద్ధరిస్తామని ప్రకటించగా అందరూ ఆశపడినా ప్రభుత్వం మళ్ళీ వాటి గురించి పట్టించుకోలేదు. గతంలో ఐడిసి ద్వారా ఎత్తిపోతల పధకాలు, చెక్‌డ్యామ్‌లు, ఊటచెరువులు నిర్మించారు. ఆత్మకూరు ప్రాంతంలో నారంపేట వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు ల్యాండ్‌సీలింగ్ ద్వారా దాదాపు 175 ఎకరాల భూమిని సిజెఎఫ&ఎస్‌గా ప్రభుత్వం ద్వారా చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు పంపిణీ చేశారు. 1994లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఎత్తిపోతల పధకం కోసం 14.4లక్షల రూపాయలు మంజూరు చేసి ఏర్పాటు చేయించారు. కొంతకాలానికి ఆపధకం నిరుపయోం కావగం, బొగ్గేరు గట్టున నిర్మించిన మోటర్‌షెడ్ శిధిలం కావడం, మోటర్లు పూర్తిఆ చెడిపోవడం, కొంతకాలానికి అప్పటి ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు నారంపేట ఎత్తిపోతల పధకం, పొలాలను పరిశీలించి స్వంత నిధులతో కొన్ని బావులు త్రవ్వించడంతోపాటు ప్రభుత్వం ద్వారా 20బావులు త్రవ్వించి అందరికీ ఆయిల్ ఇంజన్లు సమకూర్చినా అవికూడా కొంతకాలానికి మరుగునపడిపోయాయి. కాగా ఏడాదిన్నర క్రితం ఆపొలాలను పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు సేకరించి రైతులకు పరిహారం చెల్లించి అక్కడ శంఖుస్థాపన గావించారు. ఇక ఈఎత్తిపోతల పధకం పునరుద్ధరించాల్సిన అవసరం లేకుండా పోయింది. బొల్లినేని కృష్ణయ్యనాయుడు మండలంలోని మురుగుళ్ళలో కూడా ఎత్తపోతల పధకాన్ని స్వంత నిధులతో పునరుద్ధరించగా కొంతకాలానికి నిరుపయోగమైంది. మండలంలోని వెంకట్రావుపల్లిలో 1971లో 50మందికి, 1990లో32మందికి 5లక్షల రూపాయలతో ఎత్తిపోతల పధకం మంజూరు చేయగా భూమిఅభివృద్ధి పధకం ద్వారా 80వేల రూపాయలిచ్చారు. కానీ ఈపధకం కూడా వినియోగంలో లేదు. 1987లో వెన్నవాడలో కుంపుడుబావుల పధకం 4లక్షల రూపాయలతో మంజూరైంది. అదీ నిరుపయోగమైంది. 1999లో అప్పారావుపాళెంలో 18లక్షలరూపాయలతో ఎత్తిపోతల పధకం మంజూరు చేయగా బోర్లు,ఫిల్టరుపాయింట్లు వేసి మామిడి మొక్కలు నాటించగా నాలుగైదేళ్ళకే కనుమరుగయ్యాయి. ఈవిధంగా నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని, నీరు-చెట్టు అని సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన గత ప్రభుత్వం వద్ద ఈపధకాలను పునరుద్ధరించాలని కోరినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదనతో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వమైనా ఆయా పధకాలను పరిశీలించి ఏమాత్రం అవకాశాలున్నచోట పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రెండో రోజు మకర సంక్రాంతిని భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు వేకువ జామునే లేచి ఇంటిముందు ఆవు పేడతో కల్లాపు చల్లి అందంగా రంగురంగుల తో రంగవల్లులను తీర్చిదిద్దారు ఇంటి ముంగిట చూడముచ్చటగా ఎంతో అలంకారంగా ఈ ముగ్గులు దర్శనమిచ్చాయి తదుపరి తమ ఇష్టదైవాలకు పూజలు నిర్వహించుకుని దైవప్రసాదాన్ని స్వీకరించారు దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు ఉత్తరాయన పుణ్యకాలం రాగానే పితృదేవతలకు శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించి పిండ ప్రధానం చేశారు అదేవిధంగా సంక్రాంతి పురుషుడు ఎలా వచ్చాడు ఈ సంవత్సర ఫలితాలు ఎలా ఉంటాయో పంచాంగాల ద్వారా తెలుసుకున్నారు ప్రజలు ఆనంద ఉత్సాహాలతో ఈ పండుగనుజరుపుకున్నారు మకర సంక్రాంతి 3 పండుగలలోకి అతి ప్రధానమైనదని ఉత్తరాయన పుణ్యకాలం ఈ పండుగ రోజే వస్తుందని పెద్దలు తెలుచుకుని తెలియజేశారు అందుచేతనే భారతంలో భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలం వరకు తన మరణాన్ని దగ్గరకు రానీయకుండా ఉన్నాడని ఈ పుణ్యకాలంలోనే తాను అంతిమ శ్వాస విడిచాడని పురాణాలు తెలియజేస్తున్నాయి కావున ఈ పండుగ పర్వదినాన ప్రజలందరికీ శుభాశీస్సులు కలగాలని పలువురు పండితులు ఆశీర్వదించారు.

### క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన టీంకు బహుమతి అందజేత



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలం శ్రీ కొలను గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామ స్వామి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా ఏ.ఎస్ పేట మండల జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, హాజరయ్యారు. అనంతరం ఫైనల్లో విజయం సాధించిన శ్రీకొలను టీమ్ కి కప్పు తో పాటు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు అంబవరపు కోటిరెడ్డి, రాజోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

### నేడు కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ రాక



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని ముట్టెంబాక గ్రామంలో బుధవారం ఉదయం పది గంటలకు జరిగే వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ పాల్గొంటారని బీజేపీ గూడూరు నియోజకవర్గం కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం కోట మండలంలోని జరుగమల్లి గ్రామంలో రెండు గంటలకు వికసిత భారత్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని చెప్పారు. ఆయనతో పాటు తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా గూడూరు నియోజకవర్గ కన్వీనర్. పాపా రెడ్డిపురుషోత్తం రెడ్డి కోరారు.

## ఎంపీపీ తూమాటి నివాసంలో ముస్లిం సోదరులకు ఆత్మీయ విందు.



**చేజర్ల, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం కనుమ సందర్భంగా చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి నివాసంలో మండలంలోని ముస్లిం సోదరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. గత 40 సంవత్సరాలు నుండి నిర్విరామంగా తూమాటి కుటుంబం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం మండల కేంద్రమైన చేజర్ల తో పాటు ఇతర గ్రామాల ముస్లిం సోదరులను ఆత్మీయ విందుకు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేరుపేరునా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు విజయ భాస్కర్ రెడ్డి కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందువుల పండుగలకు ముస్లింలు, ముస్లింల పండుగలకు హిందువులు ఒకరికొకరు ఆత్మీయంగా కలవడం ఐక్యతను చాటుతూ ఇలా ఒకరికొకరు ఆత్మీయంగా కలిసి పండుగలు జరుపుకోవడం తూమాటి కుటుంబం ఆధ్వర్యంలో ఏటా జరగడం ఇక్కడ విశేషంగా చెప్పుకోవచ్చు. మంగళవారం జరిగిన ఆత్మీయ విందు కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి ముస్లిం సోదరులు హాజరయ్యారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసిన డా,మాసిలామణీ

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని అరుంధతి వాడలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోచిపాతల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో డా,మాసిలామణీ గ వృద్దలకు,వికలాంగులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగల సందర్భంగా...ఆ మహనీయుడు..భారతరత్న డా బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలు ముందుకు నడపాలని అందుకు నా వంతు కృషి చేస్తున్నానని వారు తెలిపారు అదేవిధంగా లినెల్లూరు జిల్లాలో మరియు మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపు ముప్పై అయిదు సంవత్సరాలనుండి పేద దనిక తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాని తన వంతు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మరియు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండాలి అందుకు నేడు అరుంధతి వాడలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టామనిఆయన తెలిపారు....అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ డా,మాసిలామణీ చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందిస్తున్నామని వారికి ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేశు



మాదిగ,గోచిపాతల సాంబశివరావు మాదిగ, ఎంఎస్పీ నాయకులు గంగపట్ల వెంగళరావు,గ్రామంలో ఉన్న పెద్దలు మహిళలు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తిరుప్పావై సేవా కార్యక్రమం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని తిరుమల నగర్ లో వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదాదేవి కల్యాణం నిర్వహించారు భక్తులకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు సత్యనారాయణ ఫాన్సీ మాల్ యాజమాన్యం ఏల్చూరి సతీష్ కుమార్ లక్ష్మీ తులసి దంపతులు వారి కుమారుడు సంజీవ్ కుమార్ నిత్యసారిక లు ఉభయకర్తలుగా వ్యవహరించారు ఆలయ అర్చకులు తిరుమల ఆచార్యులు కుమారస్వామి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ కార్యక్రమం జరిపించారు అనంతరం తిరుప్పావై సేవా కార్యక్రమం జరిపించి తీర్థప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కాషా రాఘవరెడ్డి కాసా రవీంద్రారెడ్డి పర్యవేక్షించారు



## గోమాత ఆశీర్వదించు...... పసుపు, కుంకుమలతో పూజలు.

**ముత్తుకూరు జనవరి 16 (మేజర్ న్యూస్)** గోమాత ఆశీర్వదించు అంటూ కృష్ణపట్నం గ్రామస్తులు పసుపు కుంకుమలతో గోమాతను పూజించారు. మంగళవారం కృష్ణపట్నం శివాలయం ప్రాంగణంలో గోమాత పూజా కార్యక్రమాన్ని పశువుల పండుగ సందర్భంగా నిర్వహించారు. ప్రాచీన కాలం నాటి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేవదాయ ధర్మదాయ శాఖ నేతృత్వం వహించింది. వందలాది మంది మహిళలు గోమాత పూజకు విచ్చేసి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. మంగళ వాయిద్యాల నడుమ ఈ గోమాత పూజను ఆలయ అర్చకులు నగేష్ బాబు శర్మ నిర్వహించారు. మహిళా భక్తులు గోమాత చుట్టూట్టు ప్రదక్షిణ చేసి ఆశీస్సులు పొందారు. అంతకుముందు శివుడికి పంచామృత అభిషేకము జరిగింది. దీంతోపాటు పుష్పాలంకరణ, హారతి



కార్యక్రమాలు చేశారు. అంగరంగ వైభవంగా పశువుల పండుగను నిర్వహించారు. తదుపరి స్వామి వార్ల గ్రామోత్సవాన్ని ఘనంగా జరిపారు. గ్రామస్తులు కాయ కర్పూరం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

## జిల్లా పదవులు పొందిన క్రిస్టియన్ మైనార్టీ నాయకులకు సన్మానం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** వైఎస్ఆర్సిపి లో ఉదయగిరి వాసులకి జిల్లా పదవులు లభించాయి. దీంతో ఉదయగిరి పట్టణంలోని ఏబీయం చర్చిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జి .ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ లక్కినేని అశోక్ కుమార్ కు క్రిస్టియన్ మైనారిటీ జిల్లా జనరల్ సెక్రటరీగా లక్కినేని సామ్రాట్ కు ఐటి వింగ్ జిల్లా సెక్రటరీగా ఎన్ ప్రసాద్ కు క్రిస్టియన్ మైనార్టీ జాయింట్ సెక్రటరీగా పదవులు పొందినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్కినేని అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డికి పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ ఎస్ దాని ఉప్పుటూరి శ్రీనివాసులు ఇత్తడి రమణయ్య షంషేర్ గురవయ్య సుభాని ఎస్ దాని చిన్న బాల తదితరులు పాల్గొన్నారు.

# పండుగనాడూ పోరుబాటే.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తమ డిమాండ్ల సాధనకు గత 36 రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు పండుగనాడు కూడా పిల్లలతో కలిసి సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. పండగ పూట కూడా చిన్న పిల్లలతో సమ్మె శిబిరంలో కూర్చొని ఉన్న అంగన్వాడీల పోరాట పటిమకు జనం నీరాజనాలు పలుకుతున్నారు.నాయుడుపేట ఐసిడిఎస్ వద్ద అంగన్వాడి సమ్మె లో అంగన్వాడి కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగనవాడి ప్రాజెక్టు కార్యదర్శి ఎన్ శ్యామలమ్మ మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం, భోగి, సంక్రాంతి తదితర పండగలను అంగనవాడి కార్యకర్తల కుటుంబాలు జరుపుకోలేదని, ఈ ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని విమర్శించారు. 36 రోజుల నుండి చిన్న పిల్లలతో సహా శిబిరంలో కూర్చొని నిరసన తెలియజేస్తున్న అంగనవాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని, వారి గోడు జగన్మోహన్ రెడ్డికి తగులుతుందని ఇంకా ఎన్ని రోజులైనా ఎన్ని పండగలు వచ్చినా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేరీ ప్రమీల, కళావతి చంగమ్మ, వాణి, నాగమ్మ, రూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బుక్కాపురంలో ముగ్గుల పోటీలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బుక్కాపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు సర్పంచ్ సిహెచ్ రసూల్ ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు పోటీలలో పాల్గొన్న మహిళలు తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అనేక రకాలుగా రంగవల్లులను తీర్చిదిద్దారు వారిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను న్యాయ నిర్ణీతలు వెల్లడించారు వారిలో ప్రథమ బహుమతిని మల్లెల జ్యోతి ద్వితీయ బహుమతి ముది రెడ్డి సుధారాణి తృతీయ బహుమతి ద్రోణాదుల సుమలత లు కైవసం చేసుకున్నారు వారికి బహుమతి ప్రదాతలు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి బసిరెడ్డి జయంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కాటం ప్రసన్న బసి రెడ్డి సుమలత గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు



## ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత-నగర్ ఎమ్మెల్యే అనిల్ కుమార్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో కనుమ పండుగ సందర్భంగా  ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి గుడి సమీపంలోని గణేష్ ఘాట్ వద్ద సరయు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, అలాగే 13వ డివిజన్ యలమవారిదిన్నెలో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలు నిర్వహించిన వారికి అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, సరయు రాజ్ కుమార్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నాయకులతో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమావేశం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలం మేనకూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నివాసంలో మంగళవారం వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పలువురు ప్రముఖ వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. కట్టా సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకున్న రామ్ కుమార్ రెడ్డికి స్థానిక వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికి, ఆయనకు శాలువాలు కప్పి,పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులతో నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కలిసికట్టుగా పనిచేసి,నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని రామ్ కుమార్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ లో ఘనంగా కనుమ పండగ వేడుకలు.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరులోని 48వ డివిజన్ విరాట్ నగర్ విబియస్ కళ్యాణ మండపం వద్ద ఘనంగా కనుమ పండుగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జి షేక్ సిద్ధిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సిటీ ఎమ్మెల్యే పి.అనీల్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పండుగ వాతావరణంలో మహిళలను ఉత్సాహపరుస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని, అలాగే ప్రతి ప్రాంతంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్ధిక్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం చెంచులక్ష్మి గిరిజన కాలనీలో మంగళవారం ఏసిపోగు జస్వంత్ అనే బాలుడు పై కుక్కల దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలో అనేక మందిని కుక్కలు దాడి చేసి గాయపరిచాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కలను కట్టడి చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి









**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** యువత క్రీడల్లో రాణించాలని ఏఎస్పేట మండల కో ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ సందాని భాష పేర్కొన్నారు మండలంలోని అనుమ సముద్రం గ్రామ యువకులు ఏర్పాటుచేసిన వినాయక క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటులో మొదటి బహుమతిగా విజేతలకు 20వేల రూపాయలు పారితోషకం మరియు షీల్డ్ ను మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా చేతుల మీదుగా అందజేశారు అలాగేవినాయక క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యుల పిలుపుమేరకు అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు ప్రణీత్ ,అనుమ సముద్రం గ్రామ ఉప సర్పంచ్ షేక్ షేరాజ్ అలీ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని,ఒకవేళ క్రీడా పోటీలలో పాల్గొని ఓడిపోయినప్పటికీ నిరాశ చెందకుండా తిరిగి గెలుపు కోసం ప్రయత్నించాలని పట్టుదల ఉంటే తప్పక గెలుపు సాధ్యమని తెలిపారు క్రీడల్లో ప్రతి ఒక్కరూ స్నేహపూరితంగా ఆటలు ఆడాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కావ్యా రావాలి....కావ్యా కావాలి.





## అరంగ్రేటం కోసం ఎదురుచూస్తున్న కావలి ప్రజానీకం.

**కావలి మేజర్ న్యూస్:** రాజకీయాలలో ప్రారంభంలోనే సంచలనాలు సృష్టించి జనం మనిషిగా అన్ని వర్గాలలో సముచిత స్థానం పొందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి ,ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్యా (డి.వి) కృష్ణారెడ్డి తాజాగా రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించడం ఖాయం కాగా తమ నియోజకవర్గానికే అభ్యర్థిగా రావాలంటూ కావలి నియోజకవర్గ ప్రజలు బలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నుంచి అభ్యర్థితత్వం ఖరారు.ఇంక లాంచనమేనని రాజకీయ వర్గాలలో చర్చ వేడిగా సాగుతుండగా , కావలి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా కార్యకర్తలు, నాయకులతో పాటు సాధారణ ప్రజలతోనే బలమైన సంబంధాలు ఉన్న నేపథ్యంలో కావలి నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా అభ్యర్థిగా కావ్యానే రావాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటుండగా రాజకీయ వర్గాలలోను జోరుగా చర్చలు సాగుతున్నాయి. 2006 సంవత్సరంలో ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలంలో ఉద్దండుల్కైన రాజకీయ నాయకులు ఒక పక్క ఉన్నప్పటికి ఒక్క వ్యక్తిగా వారిని ఎదుర్కొని ఎంపిపిగా పదవిని అలంకరించగా నిత్యం అందుబాటులో ఉంటూ జనం మనిషిగా ఖ్యాతి గడించారు. అప్పట్లో అధిక వర్షాలతో మండలంలో పలు చోట్ల చెరువులు తెగిపోయి నీరంతా దిగువకు వెళ్ళిపోగా తన స్వంత నిధులతో ప్రత్యేకంగా కాలువలు తవ్వించి, తాత్కాలికంగా గండ్లు పూడ్పించి పంట చేతికి వచ్చేలా చేసి రైతుల గుండెల్లో గూడుకట్టుకొన్నారు. అలాగే విద్య, వైద్యం, వ్యవసాయం సంబంధిత విభాగాలలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సేవలు రైతులకు సత్వరం అందేలా దృష్టిపెట్టగా సహకార సంఘాలను అన్ని విధాలుగా బలోపేతం చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత వారిదే. అలాగే జలదంకి మండలానికి సంబంధించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను మంజూరు చేయించి అప్పట్లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందగా ప్రజల సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా పనిచేసారు. అంతేకాకుండా తన కావ్యా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించగా ఉదయగిరి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పలెపల్లెలో దాదాపు ఇంటింటికి సేవలు అందించారు. అదే విధంగా కావలి, ఉదయగిరి రెండు నియోజకవర్గాలలో ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో కులమతాలకు అతీతంగా తనను సంప్రదించి ఆయా కార్యక్రమ కమిటీల నిర్వాహకులకు చేతన్కైనంత సహాయ సహకారాలు అందించగా ఎంతగానో ప్రజల ప్రేమాభినాలు పొందారు. ముఖ్యంగా తనను నమ్మిన కార్యకర్తలకు ఎంత కష్టకాలం అయినప్పటికి అండగా నిలిచి వారికి ఎంత నమ్మకాన్ని కల్పించగా నేడు నియోజకవర్గంలో ఎవరైనా తనకు కావ్యా అండదండగా ఉన్నారన్న నమ్మకాన్ని సంపాదించుకొన్నారు. ఇదే ఆయన రాజకీయ ప్రస్థానానికి ప్రధాన అండగా నిలుస్తుండగా కావలి నియోజకవర్గానికి అభ్యర్థిగావచ్చాడు అంటూ చెప్పుకుంటుండటం ఆయన చరిష్మాకు నిదర్శనంగా పలువురు రాజకీయ విశ్లేషకులు సైతం చెపుతున్నారు. కాగా త్వరలోనే దీనిపై ఖచ్చితమైన స్పష్టత వస్తుందని పలువురు రాజకీయ నాయకులు చెబుతున్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త యువకుడు పార్టీ కార్యకర్తలు పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ నాయకులకు కార్యకర్తలకు తలలో నాలుకగ ఉంటున్న కావలి ముసునూరు చెందిన లింగం మాల్యాద్రి మంగళవారం ఘనంగా ఆయన గృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, మాజీ ఏఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, కావేటి చిన్నకోటయ్య, టిడిపి యూత్ నాయకులు కావేటి శివకుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు రహీం అలాగే మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలిపారు .కావలి తెలుగుదేశం పార్టీ ఒక సామాన్య కార్యకర్త కూడా ఉన్నతి పదవుల్లో ఉన్న నాయకులు శుభాకాంక్షలు తెలపడమే తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యం అని జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు అన్నారు. కావలి తెలుగుదేశం పార్టీలో చిన్న కార్యకర్త నైనా నాకు పుట్టినరోజున తెలుసుకొని ఇలాంటి సన్మానాలు చేయడం ఎంతో ఉత్సాహాన్ని సంతోషాన్ని కలిగించిందని తెలుగుదేశం పార్టీ కార్యకర్త లింగం మాల్యాద్రి తెలిపారు. అలాగే నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న. పసుపులేటి.

**కావలిమేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పసుపులేటి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊరేగింపుతో పసుపులేటి సుధాకర్ కు ఘన స్వాగతం పలికారు. పసుపులేటి పేరిట నూతన ఏడాది క్యాలెండర్ను ఆవిష్కరించారు. కళుగోల శాంభవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భారీగా ప్రజలు హాజరయ్యారు. పసుపులే సుధాకర్ మాట్లాడుతూ కావలి పట్టణ అభివృద్ధి తన లక్ష్యమని, నియోజకవర్గంలో విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పుష్కలంగా తీసుకువచ్చేందుకు అమ్మవారి దయతో అన్ని విధాల ప్రయత్నం చేస్తానని సుధాకర్ హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, నియోజకవర్గంలో పాడి పంటలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు.



## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాగుంట లేఅవుట్‌లోని ఆయన ఇంట్లో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందించారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. అంగన్‌వాడీల డిమాండ్లను సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదృష్టికి తీసుకువెళతామని చెప్పారు. దాంతో అంగన్‌వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాదాపు 50 మంది అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన చంచల్ బాబు యాదవ్



**నెల్లూరు, మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను ఆ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జడ్పీ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కుప్పంలోని నారావారిపల్లెలో మాజీ సీఎం కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటగిరి టిడిపి నేత డాక్టర్ మస్తాన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## బీద రవిచంద్ర ని కలిసిన కావలి టిడిపి నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** సంక్రాంతి కనుమ పండుగ పురస్కరించుకొని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు మంగళవారం జాతీయ టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రను వారి గృహంలో పండుగ సందర్భంగా కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు.